క్లుప్తంగా

నేడు ఏకాహం

అడ్డతీగల: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 5 గంటల నుంచి ఆదివారం ఉదయం 5గంటల వరకు ఏకాహం నిర్వహిస్తున్నట్టు సాయి భజన మండలి లలిత సత్సంగ సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా 24గంటల పాటు ఏకధాటిగా భజన బృందాలచే భక్తి గీతాలాపన కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం నగర సంకీర్తన కార్యక్రమం చేపడతామన్నారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొవాలని కోరారు.

నేడు లంగుపర్తిలో గడపగడపకు

అనంతగిరి: మండలంలోని లంగుపర్తి సచివాలయం పరిధిలోని శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి తెలిపారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పాల్గొంటున్నారని, అన్ని శాఖాల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొవాలని కోరారు.

నూకినాయుడు ఆశయ సాధనకు కృషి

గొలుగొండ: పేదల కోసం పనిచేసి వారి హక్కులు కాపాడిన సీపీఐ నేత లగుడు నూకినాయుడు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అల్లూరి జిల్లా కొయ్యూరు జెడ్పీటీసీ వి. నూకరాజు తెలిపారు. నూకినాయుడు 25 వర్ధంతి సందర్భంగా గొలుగొండ మండలం ఏఎల్‌పురంలో ఆయన విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు.

సనాతన ధర్మ పరిరక్షణకు కృషి



మాట్లాడుతున్న పవనగిరి స్వామి

కూనవరం: మండల కేంద్రంలో సమరసత సేవా సంస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం హిందూ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పవగిరి స్వామి మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. గోదావరి జోన్ ప్రచారక్ జగన్నాథం విచ్చేసి అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలను పంపిణీ చేశారు. చిత్తరంజన్, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సాబ్జి సేవలు మరువలేనివి



ఎమ్మెల్సీ షేక్ సాబ్జి సంతాప సభ నిర్వహిస్తున్న యూటీఎఫ్ సభ్యులు

మారేడుమిల్లి: స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో టీచర్స్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి సంతాప సభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మహేష్, జిల్లా కార్యదర్శి ఆదిరెడ్డి మాట్లాడుతూ సాబ్జీ ఉపాధ్యాయుల సమస్యలపై చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. కృష్ణారెడ్డి, ఆంద్రయ్య, వీణదేవి, పండయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రగ్గుల పంపిణీ



రగ్గులు పంపిణీ చేస్తున్న గంగాధర్

కొయ్యూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం కొత్తపల్లిలో పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రీమెల గంగాధర్ 50 మంది వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ సుర్ల చంద్రరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు పేదలకు దానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. చలికాలాన్ని దృష్టిలో పెట్టుకుని రగ్గులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. వార్డు సభ్యులు సత్యవతి, పోతురాజు, నేతలు అగ్గిరాముడు, వలంటీర్లు, స్థానికులు పాల్గొన్నారు.



అక్క చెల్లెమ్మలకు ఆర్థిక అసరా

వై.రామవరం: పేదల అభ్యున్నతికి, ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్సార్ ఆసరా పథకం అక్కచెల్లెమ్మలను ఎంతో ఆదుకుంటోంది. స్వయం సహాయక సంఘ సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న రుణ సహాయాన్ని డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకుని కుటుం పోషణ కొనసాగిస్తున్నారు. రుణాన్ని విడతల వారీగా అందించడానికి ప్రభుత్వం సంకల్పించి, ఇప్పటికే మూడు విడతల్లో లబ్ధిదారులకు అందజేసింది. నాలుగో విడత అందించడానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుంది. వైఎస్సార్ అసరా పథకం అక్క చెల్లెమ్మల కుటుంబాలకు అండగా నిలచి ఎంతో ఆదుకుంటుంది. ప్రభుత్వం తమకు అందిస్తున్న సొమ్ము తమకు ఎంతో ఉపయోగపడిందని అక్కచెల్లెమ్మలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

విడతల వారీగా సొమ్ము జమ

వై.రామవరం మండలంలో 17 పంచాయతీల పరిధిలో, 139 గ్రామాలలో 35, 614 మంది జనాభా ఉన్నారు. మొత్తం మండలంలో 50 గ్రామ సమైక్యల పరిధిలో 607 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. వీటిలో అప్పున్న 179 సంఘాల్లోని 1673 మంది సభ్యులు అసరా పథకం ద్వారా లభిపొందారు. మండలానికి ఒక్కొక్క విడతకు రూ. 59,88,676లు మంజూరుకాగ, ఇంతవరకు మూడు విడతల సొమ్మును అక్క చెల్లె మ్మలు అందుకున్నారు. నాలుగో విడత సొమ్ము కూడా త్వరలో ప్రభుత్వం విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది. మొత్తం నాలుగు విడతలకు రూ రూ.2,39,54,704లను అక్క చెల్లెమ్మలు అసరా పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు.

టీడీపీ హయాంలో మహిళా సంఘాలకు తీరని అన్యాయం

టీడీపీ ప్రభుత్వ హయాంలో మహిళా సంఘాలకు తీరని అన్యాయం జరి గింది. 2014 ఎన్నికల ముందు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని చంద్ర బాబు నాయుడు హామీ ఇచ్చారు. దీంతో మహిళలు రుణాలను తిరిగి చెల్లించలేదు. అధికారంలోకి వచ్చిన తరువాత బాబు హామీలను మరచి మహిళా సంఘాలకు తీరని ద్రోహం తలపెట్టారు. దీంతో మహిళలకు ఆ సొమ్మును వడ్డీలతో సహా చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడింది. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయా రుణాల సొమ్మును అసరా పథకం ద్వారా మహిళలకు అందజేసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అక్కచెల్లెమ్మలను ఆదుకున్నారు.

పథకం ప్రయోజనాలివీ

వైఎస్సార్ అసరా పథకం ద్వారా నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుంది. మైనార్టీలకు చెందిన మహిళలకు ప్రభుత్వం స్వయం సహాయ సంఘాల ద్వారా రుణ సహాయం అందజేస్తోంది. సభ్యులకు చేయూత తదితర కొత్త రుణాలను అందిస్తుంది.





వై.రామవరంలో మహిళా సంఘాలకు అవగాహన కల్పిస్తున్న వెలుగు సిబ్బంది



డ్వాక్రా సంఘ సభ్యులకు చెక్కు అందజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

అర్హులందరికీ పథకం



అర్హత ఉన్న అన్ని మహిళా సంఘాలకు వైఎస్సార్ అసరా పథకాన్ని అందజేస్తున్నాం. ఇప్పటికి మూడు విడతల అసరా సొమ్ము అందుకున్నారు. ఆయా సొమ్ముతో మహిళలు ఆర్థిక అసరా పొందుతున్నారు. నాలుగో విడత సొమ్ము కోసం ఇప్పటికి చాలా సంఘాలు దరఖాస్తులు చేసుకున్నారు. వాటిని పరిశీలించి పారదర్శకతతో ఎంపికచేస్తున్నాం. మహిళా సంఘాలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– జి.సుధాకర్, వెలుగు ఏపీఎం, వై.రామవరం

జగనన్నకు రుణపడి ఉంటాం



జగనన్న ఇచ్చిన హామీలన్నీ తూచ తప్పకుండా అమలు చేశారు. గత టీడీపీ ప్రభుత్వం డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల హామీ ఇచ్చి, వాటిని తుంగలో తొక్కి నిలువునా ముంచింది. జగనన్న ఇచ్చిన హామీలను అమలుచేసి మహిళా సంఘాలకు ఎంతో మేలు చేకూర్చారు. అసరా ద్వారా నాకు 3 విడతలుగా రూ.40 వేలు లబ్ధి చేకూరింది. ఈసొమ్ముతో షాపుతోపాటు టైలరింగు షాపు పెట్టుకున్నాను. జగనన్నకు రుణపడి ఉంటాం.

– ముర్ల వెంకటరత్నం, వై.రామవరం

పారదర్శకంగా సంక్షేమ పథకాలు



తీగలవలసలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ మత్స్యలింగం, నాయకులు

హుకుంపేట: మండలంలోని తీగలవలసలో శుక్రవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్, పల్లెకు పోదాం కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలుచేస్తోందన్నారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండా, పథకాల బోర్డును ఆవిష్కరించారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎస్.కొండలరావు, ఎంటీటీసీ సభ్యుడు నాగరాజు, సర్పంచ్‌లు బేసు, సాంబ, నాయకులు రాజారావు, కన్వీనర్లు దేవరాజు, కృష్ణమూర్తి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై వినతి



ఐటీడీఏ పీవో చైతన్యకు వినతిపత్రం ఇస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చింతూరు: మండలంలోని బొడ్డుగూడెం, గోపాలపురం గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం ఐటీడీఏ పీవో కావూరి చైతన్యకు వినతిపత్రం అందించారు. ఆయా ప్రాంతాల్లో తాగునీటి సమస్యతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, బోర్లు వేసేందుకు అటవీశాఖ సిబ్బంది అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని సమస్య పరిష్కరించాలని పీవోను కోరారు. పీఏసీఎస్ అధ్యక్షుడు విజయ్ రెడ్డి, మండల కన్వీనర్ రామలింగారెడ్డి, ప్రవీణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం



అనంతగిరిలో రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం మంగమ్మ



రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



ఇందుకూరుపేటలో సైన్స్ ఫెయిర్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీవో రత్నకుమారి, ఎంపీపీ మురళి



పెదబయలులోని వేడుకలో పాల్గొన్న ఎంఈవోలు, ఉపాధ్యాయులు



విద్యార్థులు తయారు చేసిన నమూనా



గంగవరంలో చిత్రపటానికి పూలమాలవేస్తున్న ఎంఈవో-2 మల్లేశ్వరరావు



గురుకుల పాఠశాలలో జరిగిన వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు



హుకుంపేటలో సైన్స్ ఫెయిర్

పెదబయలు: గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని అన్ని పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఎంఈవోలు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ గణితశాస్త్రం పురోగతికి రామానుజన్ చేసిన సేవలను కొనియాడారు. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడన్నారు. నేటి విద్యార్థులు రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ప్రతీ విద్యార్థి గణితంలో పట్టుసాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించి నమూనాలను ప్రదర్శించారు. ఉత్తమ నమూనాలకు బహుమతులిచ్చారు. ఉపాధ్యాయులను సన్మానించారు. ముంచంగిపుట్టు, పెదబయలులో జరిగిన కార్యక్రమంలో ఎంఈవోలు కె.కృష్ణమూర్తి, పుష్ప, ప్రిన్సిపాల్ కేశవరావు, ఈశ్వరమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: స్థానిక గిరిజన సంక్షేమ బాలికల-2 పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: స్థానిక ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎంలే సువర్ణరాజు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నమాణిక్యం, వైస్ ప్రిన్సిపాల్ శేఖర్, అధ్యాపకులు శ్రీలక్ష్మి, నాగేశ్వరరావు, పద్మ, హారతి, శకుంతల, రాజబాబు, ఏడుకొండలు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో-2 టి.మల్లేశ్వరరావు, హెచ్‌ఎంలు ఝాన్సీ హేన్సన్, నాగేశ్వరరావు, సత్యనారాయణ, కేజీబీవీ ప్రత్యేకాధికారి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: స్థానిక జెడ్పీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: ఇందుకూరుపేట జెడ్పీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మురళి, ఎంపీడీవో రత్నకుమారి, బాబ్జి, సత్యనారాయణ, శ్రీను. హెచ్‌ఎం ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రాల్లో తనిఖీలు



కేంద్రంలో రికార్డులను తనిఖీ చేస్తున్న కో-ఆర్డినేటర్ భాస్కరరావు

డుంబ్రిగుడ: భవిత కేంద్రాలను సక్రమంగా నడిపించాలని సమగ్ర శిక్ష అల్లూరి జిల్లా ఐఈ కో-ఆర్డినేటర్ భాస్కర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో ఆయన శుక్రవారం పర్యాటించి, పలు భవిత కేంద్రాలను సందర్శించారు. రికార్డులను తనిఖీ చేశారు. పిల్లల తల్లిదండ్రులకు పలు సూచనలిచ్చారు. సమగ్ర శిక్ష ఐఈటీ మహేష్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వనభోజనాల సందడి



డ్యాన్స్‌లు చేస్తున్న విద్యార్థులు

కొయ్యూరు: బాలుర ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు డ్యాన్స్‌లతో అదరగొట్టారు.కొయ్యూరు ఆశ్రమ బాలుర పాఠశాల,1, 2లలో శుక్రవారం వన భోజన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు డ్యాన్స్‌లతో అదరగొట్టారు. హెచ్‌ఎంలు బక్తవత్సలమూర్తి, బాలమురళీకృష్ణ, వార్డెన్లు మోహన్‌రావు, వేణు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ



సరకులు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవోపీఆర్డీ పాపారావు

గూడెంకొత్తవీధి: క్షయ రోగులకు ఆరు నెలలకు సరిపడా పోషకాహారాన్ని శుక్రవారం గూడెంకొత్తవీధిలో పంపిణీ చేశారు. ఎగెజ్జింటైనా అడ్వాన్స్‌డ్ సైన్సెస్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు వీటిని అందించారు. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవోపీ ఆర్డీ పాపారావు, పీహెచ్‌సీ వైద్యాధికారి వినయ్, ఎంపీహెచ్‌ఈవో సింహాచలం, హెచ్‌వీ ఎలిజిబెత్, ల్యాబ్ సూపర్‌వైజర్ వెంకటరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల రాస్తారోకో

రాజవొమ్మంగి: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు శుక్రవారం రాజవొమ్మంగి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోతో వాహనాలు నిలచిపోయాయి. అంగన్‌వాడీ ప్రాజెక్టు నాయకురాలు వెంకటలక్ష్మి, సీఐటీయూ నాయకుడు పుట్టా రామరాజు పాల్గొన్నారు.

రాయితీపై వేరుశనగ విత్తనాల పంపిణీ

కె.కోటపాడు: రైతాంగానికి మేలు చేసేందుకు సీఎం జగన్ అనునిత్యం తపిస్తున్నారని సర్పంచ్ బండారు దేముళ్లు అన్నారు. గుల్లేపల్లి ఆర్బీకేలో రైతులకు వేరుశనగ విత్తనాలను రాయితీపై ఎంపీటీసీ కశిరెడ్డి దేముడుబాబుతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ విస్తరణాధికారి లైలాదేవి మాట్లాడుతూ 30 కిలోల వేరుశనగ విత్తనాల బ్యాగు 50 శాతం రాయితీపై రూ.1,820కు అందిస్తున్నట్లు తెలిపారు. గుల్లేపల్లిలో వంద బస్తాల విత్తనాలను పంపిణీ చేశామన్నారు. మెట్ట భూములు వేరుశనగ సాగుకు అనుకూలంగా ఉంటాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

25న అన్నసమారాధన

మాడుగుల రూరల్: కె.జె.పురం శివాలయం వద్ద ఈ నెల 25న అన్నసమారాధన నిర్వహించనున్నట్టు గౌరీ పరమేశ్వర భజన సేన సంఘం సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాల్గో కార్తీక సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉండగా, తుఫాన్ వర్షాల వల్ల పై తేదీకి వాయిదా వేయాల్సి వచ్చిందన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కూనవరం: ఆరుగాలం కష్టపడ్డ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం అమ్ముకోవాలని ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ అన్నారు. మండల పరిధిలో కోతులగుట్ట వెలుగు కార్యాలయం వద్ద శుక్రవారం ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుంటే ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధర లభిస్తుందని తెలిపారు. తహసీల్దార్ కె.అనసూయ, ఏఓ శ్రీలక్ష్మి, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, సొసైటీ అధ్యక్షుడు నోముల కొండలరావు, వైఎస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి, భరతమూర్తి, కొమ్మాని మోహన్‌రావు, దివాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు

అరకులోయ రూరల్: మండలంలో కరసాలిగూడ గ్రామం లూథరన్ మిషన్ చర్చిలో లూథరన్ మిషన్ డైరెక్టర్ సంజీవ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగాక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్లతో కలిసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు మానవాళికి ఆచరణీయమన్నారు. క్రీస్తు సందేశాన్ని వివరించారు. క్యాలెండర్లను ఆవిష్కరించి, పాస్టర్లకు అందజేశారు. పాస్టర్లు దాసుబాబు, అబ్రహం, సుశాంత్, శామ్యూల్, సదానందం, గోవింద్, మహేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పాల్గుణకు వినతి



ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు సమస్యలు వివరిస్తున్న సిపిఎం నాయకులు

అరకులోయ రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సీపీఎం నాయకుడు రామారావు తదితరులు అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణను కలిశారు. తుపాను బాధిత రైతులను ఆదుకోవాలని, జగనన్న గృహ నిర్మాణ లబ్ధిదారులకు మంజూరు చేస్తున్న సొమ్మును పెంచాలని కోరారు. ఎమ్మెల్యే పాల్గుణ స్పందించారు. సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. జగన్నాథం, చిట్టిబాబు, బుజ్జిబాబు పాల్గోన్నారు.

సీఎం పర్యటన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత



చింతపల్లిరూరల్: ముఖ్యమంత్రి చింతపల్లి విచ్చేయడం అదృష్టంగా బావిస్తున్నాం అని సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత అన్నారు. కార్యక్రమంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులు,పోలీసులు, నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సమన్వయంతో పనిచేశారన్నారు. సీఎం పర్యటన విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆమె పేర్కొన్నారు.

పశు పోషణతో ఆర్థికాభివృద్ధి



మహిళా రైతులతో మాట్లాడుతున్న ఎంపీడీవో జయమాధవి

నర్సీపట్నం: పాడి పోషణతో మహిళలు ఆర్థికంగా రాణించవచ్చనని ఎంపీడీవో జయమాధవి పేర్కొన్నారు. మండల సమైక్య కార్యాలయంలో శుక్రవారం వివిధ గ్రామాలకు చెందిన మహిళా పాడి రైతులకు జగనన్న పాలవెల్లువ ప్రాజెక్టుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జగనన్న పాలవెల్లువ పథకం ద్వారా ప్రభుత్వం మహిళా పాడి రైతులకు రూ.1.60 లక్షల రుణ సదుపాయం కల్పిస్తుందన్నారు. దీంతో రూ.56 వేల సబ్సిడీ ఇస్తుందన్నారు. ఈ రుణాల ద్వారా పాడి గేదెలు, ఆవులను కొనుగోలు చేసుకుని వాటి పాలతో సుస్థిర ఆదాయం పొందవచ్చన్నారు. పాడి పోషణకు సంబంధించి పలు అంశాలను వెటర్నరీ డాక్టర్ హరిప్రియ, ప్రియాంక వివరించారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ సత్యనారాయణ, ఏపీఎం పార్వతి, మండల సమైక్య కోశాధికారి పి.రామలక్ష్మి, ఏపీజీవీబీ మేనేజర్ సిహెచ్.ఎస్.బి.భవాని, రాజశేఖర్, రామలక్ష్మి, ధర్మసాగరం, దుగ్గాడ, శ్రీరామ్, వేములపూడి మహిళలు పాల్గొన్నారు.